


"ఒంట్లో బాగా లేదా, సార్?" అంటున్నాకోసం కైలా తెల్ల మీద ఉండేది. ప్రశ్నలు దుఃఖాన్ని వినిపిస్తున్న కళ్ళు తెరిచి చూశాడు వేణు ఆ వైపు.

పరిస్థితి అర్థం అయింది కాబోలు—మేరీ నవ్వు కొంటుంది.

అవును. వేణు ఒంట్లో. . .కాదు హృదయంలో బాగు లేదు. నోరు తెరిస్తే ప్రళయం

## 'ప్రఫుల్లచంద్ర'

అద్దరయేట్టుంది! కళ్ళు తెరిస్తే కలవ చెప్పేట్టుంది. బాధ! గుండెల్లో రాళ్ళ బాధ.

రాధ వాళ్ళకి నే నెందుకంత బాధ్యుణ్ణి?

ఆ ప్రశ్న కిప్పటి వరకే అలవి మరపునీ దొరికి వస్తున్నది. చిరకాలం అంటుకుని రాధ చెప్పేసుకుంది—ఇదీ లోకానికి తెలిసిన విషయం.

రాధ . . .రాధ. . .

"నర్సు!"

మళ్ళీ ఏమిటి? అప్పుట్లో విరహం వహాడు వేణు.

"యస్, సార్!" రెండు కవర్లు టేబిల్ మీద ఉంచి వెళ్ళిపోయాడు ప్యూన్.

ఒకటి మిత్రుడు రాసిందే. రెండోది?!

ఎప్పటిలాగే పేపరం చాలా శ్రద్ధగా పెద్ద ఉత్తరమే రాసింది మిత్రు. వాగ్దానం చేసినట్లుగానే ప్రేమం

## ఉమేష్ యోగదర్శన్ (2 వ భాగము)

రచయిత : యోగిరాజ్ శ్రీ ఉమేష్ చంద్రజీ

ఇంగ్లీషు మరియు హిందీ ప్రతులు: వెల: రు. 30/— ( పోస్టేజి రు. 4/— అదనము )

ఇది యోగమును గురించిన ఒక ఉత్తమ గ్రంథము. 'ప్రాణాయామం' ( శ్వాస నిరోధము) మనోనిగ్రహము, ఏకాగ్రత, మననం మరియు 'సమాధి' అధివ్యక్తస్థితి యొక్క వివిధ స్థాయిల వంటి విషయములనుగురించి తేటతెల్లమైన ఛోటోలను స్పష్టమైన బొమ్మలతో ఇస్తున్నది. రచయిత యొక్క స్వానుభవం ఆధారంగా వ్రాయబడిన ఈ పుస్తకం ఎవరు కాని తమ లోని "కుండలినీశక్తి"ని ఎట్లు మేల్కొల్ప గలుగునదీ తెల్పుచున్నది. వ్రాయండి లేదా విచ్చేయండి.

**శ్రీ రా మ తీ ర్థ యో గా శ్ర మ ం,**

**దాదర్, సెంట్రల్ రైల్వే స్టేషను సమీపమున, బొంబాయి-400 014.**



తాజా వార్తలకు

# ఆంధ్రప్రభ - దిన పత్రిక


చదవండి



**దంత వైద్యులు చెబుతున్నారు:**

**చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి, నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని, చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.**

## ఫోర్‌హేన్స్ టూత్ బ్రష్ వాడండి. ప్రత్యేకంగా రూపొందించబడిన ఫోర్‌హేన్స్ డబుల్-యాక్షన్ టూత్ బ్రష్ మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్ కూడా చేస్తుంది.




పళ్లను బ్రష్ చేసుకోవడానికీ, చిగుళ్లను మాలిష్ చేసుకోవడానికీ ఫోర్‌హేన్స్ పద్ధతి నేర్చుకోండి. "పళ్ల, చిగుళ్లను గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం ఉచితంగా కావాలంటే ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హేన్స్ డెంటల్ అడ్వైజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్ నెం. B 9-185 పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020. ఏ భాషలో కావాలో వ్రాయండి

## ఫోర్‌హేన్స్

డబుల్-యాక్షన్ టూత్ బ్రష్
—దంతవైద్యునిచే సృష్టింపబడిన
**ఫోర్‌హేన్స్ టూత్ పేస్టుకు సరియైన జోడీ.**

195F-152 TEL


తప్పక వారానికి రెండు కవర్లు పుట్టింటి నుండి వ్రాస్తూనే ఉంటుంది ఆమె. కానీ తానే జవాబు వ్రాయడం అశ్రద్ధ చేస్తున్నాడు. ఈమధ్య మరీనూ. ఈసారి వెంటనే జవాబు వ్రాయాలి అనుకుంటూనే ఉత్తరం చదువుతున్నాడు.

బాబు ప్రపంచాన్ని చూడడానికి తొందర పడుతున్నాడట. . . ఇక వారం, పది రోజుల్లో. . . అన్నదట డాక్టరమ్మ... ఉత్తరం మూసి ఆలోచనలో పడ్డాడు వేణు . . . తప్పక బాబే పుడతాడు. తను తండ్రి కాబోతున్నాడు. . . . ఏదో సంతృప్తి గర్వంతో తన్మయంగా అలాగే కాసేపు ఉండిపోయాడు. తను జవాబు వ్రాయడం ఆలస్యం చేస్తున్నందుకు సంజాయిషీ అడుగుతూ ఉంది మిత్ర 'నేను ఇక రాయను' బాబూ, అని బెదిరిస్తూంది. 'అమ్మో! ఆమె నుండి వారానికి రెండయినా ఉత్తరాలు రాకపోతే ఉండగలనా?' అనుకున్నాడు వేణు.

"ఉండలేవూ?!" ఎవరో ఎకసక్కెంగా నవ్వి నట్టు ఉలిక్కి పడ్డాడు.

మిత్ర పుట్టింటికి వెళ్ళిన కొత్తలో గంటకు పదిసార్లు అయినా ఆమె నామ జపం చేసిన తాను ఈ మధ్య ఆమెను ఎన్నిసార్లు తలచుకున్నాడు? "అందుకు కారణం రాధ కదూ?" ఎవరో నిలదీసి అడుగుతున్నట్టు అనిపించి అతని తల వాలి పోయింది.

అప్పుడే కనిపించింది టేబుల్ మీది రెండో కవరు. ఎవరు రాశారో! దస్తూరి బాగుంది. లోకల్ పోస్టులో వచ్చింది. . . కొంపదీసి రాధ చనిపోయే ముందు రాసిన ఉత్తరం కాదు కదా అన్న అనుమానం ఇంతలో పుట్టి అంతలో దృఢపడి—ఇక కవరు చించి చదవడానికి అతనికి ధైర్యం చాలేదు!

రాధ, ఆమె భర్త అటూ, వేణు కుటుంబం ( వేణు , అతని తల్లి, భార్య ) ఇటూ ఒకే ఇంట్లో ఉంటున్నారు. రెండు కుటుంబాలకూ పెద్ద దిక్కు వేణు తల్లి. ఆడవాళ్ళంతా పాలూ నీళ్ళలా కలిసి పోయారు. నిజానికి వారికీ, వీరికీ ఒక తలుపు మాత్రమే అడ్డం. మగవారు లేనప్పుడు ఆ తలుపు తెరిచి అంతా ఒకే కుటుంబం—ఒకే ఇల్లులా వాళ్ళు మెలిగేవారు.

మిత్ర రాధ గురించి వేణుతో చాలా చెబుతూండేది అందమైనదీ, తెలివైనదీ, చురుకైనదీ అని.

"ఒక స్త్రీ మరొక స్త్రీని పొగడడం ఇదే మొదలు." అనే వాడు వేణు.

"ఏహో, మీకు ఎంతమంది స్త్రీలతో పరిచయం ఉందో చెప్పండి, స్వామీ." అనేది మిత్ర. అమ్మాయిలంటే వేణుకు తగని భయం అని ఆమెకూ తెలుసు.

వేణు ఆఫీసు నుండి ఇంటికి రాగానే "మహిళా మండలి" మీటింగ్ హఠాత్తుగా ఆగిపోయి, తమ వాటాలోకి పారిపోయేది రాధ. వేణు ఆమెను చూడడం ఆ మాత్రమే.

రాధ భర్త సతీష్ ఏదో కంపెనీలో పెద్ద ఉద్యోగమే చేస్తున్నాట్ట. అల్లుడి నోట్లోనే శని ఉన్నట్టు రాధకు అన్నీ ఉన్నాయి కాని దాంపత్య జీవితమే సవ్యంగా సాగుతున్నట్టు లేదు. మిత్ర చెప్పింది. ఆయన గారు ఆఫీసునుండి వచ్చేదే రాత్రి 10 కి. ఒక్కొ సారి బయట ఎక్కడో భోజనం చేసి అర్ధరాత్రి వస్తాడు. అప్పుడప్పుడు కంపెనీ కోసం తాగడం తప్ప

వ్యసనాలు లేవు. వేణుకి అతనితో పెద్ద పరిచయం ఏమీ లేదు, కనిపిస్తే "హలో" అనడం తప్పించి. అందగాడూ, సౌమ్యుడూ. మరి అంత అందమైన భార్య పట్ల విముఖత్వం ఎందుకో? పెళ్ళయి రెండేళ్ళయిందట.

వేణుకు మాత్రం మిత్ర లేనిదే క్షణం తోచదు. ఆఫీసూ, ఇల్లూ అంతే. ఆలయానికైనా, సినిమా, షికార్లకయినా కలిసే వెళతారు. లేకపోతే దొడ్లో సన్నజాజి పందిరి కింద కబుర్లు చెప్పుకుంటూ ఉంటారు. . .

మేరీ పంపిన కాఫీ తెచ్చాడు ప్యూన్. వేణు ఆలోచనలు ఆగిపోయాయి. ఆమె ఇచ్చే కాఫీ బ్రహ్మాండంగా ఉంటుంది. అలా అని చెపితే మిత్ర ఊరుకునేది. కాఫీ కాగానే, ఫైలు పుచ్చుకుని మేరీ వచ్చింది.

"కాఫీ లంచం ఇచ్చి సంతకాలు పెట్టించేసుకుంటావ్" అన్నాడు వేణు చకచక సంతకాలు చేస్తూ.

"కాదు. శ్రీమతి నుండి ఉత్తరం వచ్చింది కదా. సంతోషంగా సంతకాలు పెడతారని..." నవ్వింది.


"నీ కెలా తెలుసు?"

"ఇవాళ మంగళవారం, సార్." మళ్ళీ నవ్వింది, ఫైలు మూసేస్తూ.

నిజమే. మిత్ర ఉత్తరాలు ప్రతి మంగళ, శని వారాలు అందుతాయి. మేరీకి పరిశీలనా దృష్టి ఎక్కువే. నవ్వుకున్నాడు వేణు. ఆమె వెళుతూ, టేబుల్ మీద ఉన్న రెండో కవరు వైపు అర్థవంతంగా చూసింది. అంతే! వేణులో వెనకటి ఆలోచనలు ముసురుకున్నాయి.

పౌర్ణమి నాటి ప్రసన్న చంద్రుడు పరమ దుర్మార్గుడని — మిత్ర పుట్టింటికి వెళ్ళిన తర్వాతే తెలిసింది వేణుకు. ఆ రాత్రి ఒంట్లో వేడి! మంచం వేడి! గాలి వేడిగా, వాడిగా ఉంది. ఇక మంచం మీద ఉండలేక, వెన్నెల చల్లదనం కోసం సన్నజాజి పందిరి పక్కకు నడిచాడు వేణు, మిత్రను తలుచుకుంటూ. 'పాపం, మిత్ర ఎలా ఉందో! ఆమె కూడా ఇలాగే వెన్నెల్లో కూచుని ఉంటుందా? అక్కడా, ఇక్కడా చంద్రుడు ఒక్కడే కదా! వాడైనా తనకు మిత్ర సంగతి చెప్పరాదా!' ఈ పిచ్చి ఆలోచనకు అతనికే నవ్వు వచ్చింది!

అలికిడి విని చూశాడు. ఎదురుగా మిత్ర! ... కాదు. రాధ! వేణుని చూడగానే పారిపోయే ఆమె, అప్పుడు కంగారు పడలేదు; పారిపోనూ లేదు. ఆమె ఎప్పటి నుండి అక్కడ ఉన్నదీ వేణు గమనించనే లేదు. గమనించాక సతీష్ మీద, చంద్రుని మీద అతనికి కోపం వచ్చింది! ఆమె కూడా తన లాగే "అవస్థ" పడుతోంది కాబోలు! ఆమె అతనిని నిదానంగా చూసి, తల వంచుకొని నెమ్మదిగ వెళ్ళిపోయింది. చిత్రంగా వేణు ఆలోచనలు మిత్ర నుండి రాధ మీదకు మళ్ళాయి మొట్టమొదటిసారిగా. ఆమెను పరిశీలనగా చూడడం అప్పుడే. ఆమె కళ్ళలో కొట్టొచ్చినట్టు కనిపించిన విషాదం అతనిని కదిలించివేసింది. పంజరంలాంటి భాగ్యం ఒంటరిగా వదిలివేసి, ఇంకా కొంచెం సేపు సతీష్ మీద కోపమూ, రాధ మీద జాలి ఎక్కువవుతున్నాయి వేణులో,




మర్నాటినుండీ అతని దినచర్యలో రాధ ప్రసక్తి వస్తూనే ఉంది. భోజనాల దగ్గర "ఈ స్వీటు రాధ ఇచ్చిం"దనో, "కాకరకాయ వేపుడు నీ కిష్టం కదా"ని రాధ పంపిందనో తల్లి రాధ ప్రసక్తి తెచ్చేది. ఒకనాడైతే "పిచ్చి పిల్ల! నే వంటే ఎంత అభిమానమో!" అంటూ పొంగిపోయింది వేణు తల్లి. కారణం ఏమీ లేదు. ఈ మాత్రం వంటకు మీరు అవస్థపడడం ఎందుకని — వంట ఛార్జి రాధ తీసుకుందట. మరి కొన్ని రోజులకు— రెండు కుటుంబాలకు రెండు వేర్వేరు వంట లెందుకు అని — ఒకే వంట! ఇన్ని జరుగుతున్నా రాధ మాత్రం — అజ్ఞాత దేవతలా — వేణు కంట పడనే లేదు మళ్ళా.

రోజులన్నీ ఇలాగే గడిచిపోతే బాగానే ఉండును. కాని అతి చిన్న విషయాలే జీవితాన్ని ఊహించని మలుపు తిప్పుతాయి. ఒకనాడు వేణు తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ మధ్యాహ్నం సెలవు పెట్టి ఇంటికి రాకపోయినట్టయితే — ఈ నాడు రాధ జీవించే ఉండేది! అతని తలనొప్పి ఆమె చావుకి కారణం అయింది!

స్కూటర్ని షెడ్లో పెట్టి చూస్తే ఇంటికి తాళం వేసి ఉంది. ప్రక్క వాటాలోంచి రాధ రమ్మని సంజ్ఞ చేస్తే వెళ్ళాడు వేణు. ఊళ్ళో ఎవరో దూరపు బంధువు ఇంట్లో ఎవరికో సీరియస్‌గా ఉందట. వాళ్ళ పనిపిల్ల వచ్చి వేణు తల్లిని తీసుకెళ్ళారట — ఈ విషయం చెబుతూ మధ్య గది తలుపు తెరిచింది రాధ.

"తలనొప్పి!" అని గొణుక్కుంటూ, పడక గదిలోకి దారి తీసి బట్టలైనా మార్చుకోవడానికి ఓపిక లేక అలాగే మంచం మీద వాలిపోయాడు వేణు. కళ్ళు మూసుకుని కణతలు నొక్కుకుంటున్నాడు. మెదడు భగభగ మండుతున్నది. అలా ఎంతకాలం గడిచిందో ...

సన్నని సెంటు సువాసన! రాధ కాబోలు! వేణు కళ్ళు తెరవలేదు. కాసేపు మౌనం.

"ఈ బిళ్ళ మింగి, ఈ కాఫీ తాగండి" అంది మృదువుగా. పరాయి మగాడి పడక గదికే వచ్చిన ఆమె చొరవకు విస్మితుడయిన వేణు అసలు కళ్ళు తెరవనే లేదు.

సన్నగా ఫాన్ తిరుగుతున్న రొద, చల్లగా మెల్లగా గాలి...ఆమె గాజుల్ని విప్పుతున్నట్టుంది. దిగ్భ్రాంతిగా లేచి కూచోబోయాడు వేణు. అతని ఛాతీపై చేయి వేసి, మృదువుగా వెనక్కి నెట్టుతూ "ఫర్వాలేదు. విశ్రాంతి తీసుకోండి" అందామె.

ఒక క్షణం అతని గుండె కొట్టుకోలేదు. 'ఏమిటీ ఈమె సాహసం' అని విస్తుపోయినా, ఆమెను కఠినంగా వారించలేక, కళ్ళు మూసుకొని వాలిపోయాడు.

కళ్ళు మూసుకున్నా—చూస్తున్నట్టే—అంతా తెలుస్తూనే ఉంది అతనికి. ఆమె సీసా మూతదీసి, పైటను (చెంగుతో కాబోలు) తడిపి, నుదురు రాస్తూంటే, అతనిలో ఏదో గగుర్పాటు! ఏదో హాయి! అతని అంతరంగం ఒక రణ రంగం అయింది. మంచికీ చెడుకూ మధ్య పోరాటం! మంచికే జయం కలగాలన్న తపన! కాని చెడు—ఈ ఒక్క సారికే జయిస్తే బాగుండునన్న క్షణిక ఆకాంక్ష! కొట్టుమిట్టాడుతున్న చపల హృదయం.

ఆమె ఈ రణరంగాన్ని గమనించనే లేదు కాబోలు. తన వాటాలోకి వెళ్ళింది. అతడు ధైర్యంగా కళ్ళు తెరిచాడు.

కాసేపటికి ఆమె అమృతాంజనంతో తిరిగి వచ్చింది. కళ్ళు మూసుకున్నట్టు నటించాడు వేణు.

అతని ప్రక్కనే మంచం మీద కూర్చుందామె. అతని గుండె గుబగుబ! షర్టు బొత్తాలు విప్పిందామె. అతి కష్టంగా గుటక వేశాడతను. ఆమె పూసుకున్న సెంటు అతనిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. మెడలో పూసలు గుచ్చుకుంటున్నాయి. ఛాతీ మండుతున్న కాష్టమే అయింది. ఆమె అతనిలోని అలజడిని గ్రహించిందో, లేదో గాని మండుతున్న కొలిమిలో చెయ్యి పెట్టినట్టు మృదు హస్తంతో అతని ఛాతీని నిమిరింది.

ఆమె చేయి కాలిపోలేదు గాని, అతని హృదయం బద్దలౌతున్నది.

"ఏమైంది?" అన్నాడు హీనస్వరంతో.

"ఉష్! ప్రశ్నించకండి!" అన్నట్టు ముక్కు మీద వేలు వేసుకుంది. కాస్త ధైర్యం తెచ్చుకుని ఆమెకేసి తీక్ష్ణంగా చూశాడు వేణు. ఆమె కళ్ళు దివ్యంగా వెలిగిపోతున్నాయి. వాటిలో కాముకత్వం లేదు. కాంక్ష లేదు. ఆరాధన ఉంది. పవిత్రత ఉంది. తనలో కలిగిన క్షణిక ఆకాంక్షకు సిగ్గుపడ్డాడు వేణు. కిమ్మనకుండా శరీరాన్ని ఆమెకు అప్పగించడం మంచి దనిపించింది అతనికి.

కళ్ళప్పగించి ఆమెనే చూస్తూ ఉండిపోయాడు. మందహాసం చిందిస్తూ చిన్నారి చేతులతో అతని కళ్ళు మూసి—లలాటపు కేశాల్ని కోమలంగా, మధురంగా, చెక్కిలి నెమ్మదిగ నిమిరిందామె. ఏదో మాట్లాడబోతున్న అతని పెదవులపై వేలుంచి నొక్కుతూ "మాట్లాడకూడదు" అని మృదువుగా ఆజ్ఞాపించింది.

తరువాత అతని మీదకు వాలి, ఎడమ చేతితో అతని తల కొద్దిగా పైకెత్తి, కుడి చేత్తో కణతలకు అమృతాంజనం మర్దన చేసింది. అతని వక్షంపై ఆమె వక్షం... బరువుగా... మెత్తగా.. అంతే. అతని అంతరంగం మళ్ళా తరంగం అయింది. చెడు— గెలిస్తే... బాగుండును... ఈ ఒక్క సారికీ...

అతని గుండెలో మంట! మధుర మంట! పెదవుల్లో మంట! తీయని మంట! ఎలాగో—ఎలాగో ఉంది. హాయిగా, తీయగా... కానీ... ఏమీ జరగ లేదు....

అందుకు అతని నిగ్రహాన్ని అభినందించాలి... ఆమె నైర్మల్యాన్ని అభినందించాలి! అతడు అలాగే నిద్రలోకి జారుకున్నాడు. అలా ఎంతసేపు గడిచిందో!

తల్లి మాటలు వినిపిస్తుంటే వేణు నిద్ర లేచాడు. లేచే సమయానికి లేచిపోయావే—అని ఆమె నొచ్చుకుంటూంది.

"ఏరేం ఫర్వాలేదమ్మా! నా కిప్పుడు బాగానే ఉంది. రాధ మంచి కాఫీ ఇచ్చింది..అమృతాంజనం..."

"ఆయనే మర్దనా చేసుకున్నారు..." అంటూనే అమ్మతో మాట్లాడుతున్న రాధ—వేణు వాక్యం పూర్తి చేసింది.

తోడు దొంగల్లా ఇద్దరూ నవ్వుకున్నారు... తల్లికీ, మిత్రులమా చెప్పుకోదగిన సమస్య ఏదో తల ఎత్తినట్టు హాయిగా తోచింది వేణుకు.

ఆ రాత్రి కూడా చంద్రుడు తన ప్రతాపం చూపుతున్నాడు. దొడ్లోకి నడిచాడు వేణు. ఈసారి నిద్రన ఉంచుకుంటూ మాత్రం కాదు. అతడు ఊహించి నట్టుగానే జాజి పందిరి వెలుగు నీడల్లో కలిసిపోయి రాధ కూర్చొని ఉంది. అతని ప్రవేశం తెలుసుకునే కాళ్ళు అతనిని ఆమె దగ్గరకు లాక్కుపోయాయి. ఆమె లేవనూ లేదు, పలకనూ లేదు. అతడు మెల్లిగా దిరిగాడు. అతని చేయి పట్టుకుని ఆపిందామె. ప్రక్కనే కూర్చున్నాడు. ఆమె కళ్ళు మిల మిల మెరిసాయి. కాస్సేపు మౌనం.

హఠాత్తుగా ఆమె అతన్ని అల్లుకు పోయి అలాగే ఉండిపోయింది. ఆమె హృదయ ఘోష అతని హృదయంలో మార్మోగుతూనే ఉంది. చాలాసేపు అలాగే ఉండి తర్వాత దూరంగా జరిగి కూర్చుంది. భుజాల మీద పిచ్చి గీతలు గీస్తూ తల వంచుకుని, "ఇంతకన్నా నా కింకేమీ అక్కర లేదు, వేణూ!" అంది నెమ్మదిగా.

'ఏది ఏమైనా ఒకటి మాత్రం నిజం. రాధ కాముకి కాదు. ఆమె హృదయం ఎందుకో క్షోభిస్తూంది. ఆమెకు ఉపశమనం కావాలి. హృదయం ఉన్న మనిషిగా తాను ఆమెకు ఈ మాత్రం ఉపశమనం కలగజేయడంలో తప్పేమిటి?' అనుకున్నాడు వేణు.

అందుకే ఒకటి తరవాత ఒకటిగా రాత్రులు "ఉపశమనాల"తో గడిచిపోయాయి—కొద్ది కాలం పాటు.

ఒక రాత్రి... ఆమెలో కొత్తగా ఆవేశం! ఆవేశం!! మాటల్లో తడబాటు.

"ఇంతకన్నా నాకింకేమీ అక్కరలేదనుకున్నా ఒకనాడు. కాని...వేణూ...ఈ రోజు.. ఇప్పుడు..."

అంతే! ఆమె ఇంకేమీ చెప్పలేకపోయింది!

మరునాడంతా—గత రాత్రి అనుభవ తలపులతోనే గడిచింది వేణుకు. అతని హృదయం ఒక మూల ఉప్పొంగి పోతూంది—ఇంకో మూల ఎందుకో భయంగ ఉంది. ఒక మూల "ఉపశమనం" అంటూంది. మరో మూల "ఆత్మ వంచన" అంటూంది.

మళ్ళీ అంతరంగ తరంగం!

ఇక రాధతో అనుబంధాన్ని తెంచుకోవాలని పగలంతా నిశ్చయించుకుంటూనే ఉన్నాడు వేణు. కాని రాత్రి మాత్రం— హృదయంతో తప్ప కేమీ సంబంధం లేనట్టు అతని కాళ్ళు అతనిని పందిరి వద్దకు లాక్కుపోయాయి.

కాని... ఆమె రాలేదు! ఆ రాత్రి అంతా నిరీక్షిస్తూ, నిరాశ పూరితు డైనాడు వేణు. ఆమె కోసం ఎంతకాలం అంటూనే ఉన్నాడు గాని, ఏది రోజులు గడిచినా, ఆమె మాత్రం కనిపించనే లేదు.

"పిచ్చిపిల్ల! బెంగ పెట్టుకుందేమో రా. మునుపటి ఉత్సాహం లేదు రాధలో." అంది అమ్మ ఒకసారి.

వేణు మనస్సు చివుక్కుమంది.

* * *

ఆ రోజు...

వేణు ఇంటికి వస్తూనే నిర్ఘాంతపోయాడు! పక్కవాటా నిండా జనం. ఒకటి, రెండు ఎర్ర టోపీలు.

అతడు ఇంట్లో అడుగు పెట్టగానే అమ్మ చెప్పింది, రాధ చచ్చిపోయిందని. నిర్ఘాంతిలో దిక్కు తోచలేదు వేణుకు.

"స్టౌ వెలిగిస్తున్నప్పుడు చీర అంటుకుని రాధ కాలిపోయిందని పోలీసులు అంటున్నారు... కాని ఆత్మహత్య అని నా అనుమానం..." ఆ అనుమానానికి కారణం కూడా ఆమె చెప్పింది. వేణు [illegible] పోయాడు. ఇది నిజమా? నిజమా? నిజమా?

"వాళ్ళ సతీష్‌ని కాస్త ఓదార్చండి..." కర్తవ్యాన్ని బోధించింది తల్లి. వాళ్ళ గుమ్మంలో రెండోసారి అడుగు పెట్టాడు వేణు. కాని అప్పటికీ, ఇప్పటికీ ఎంత భేదం!

రెండు చేతుల్లోనూ ముఖం దాచుకుని కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నాడు సతీష్. ఓదార్పుగా భుజం మీద చేయి వేశాడు వేణు. అప్పటికే వచ్చి

వాణిజ్య ప్రకటనలకు
ఆంధ్రప్రభ
ఉత్తమ సాధనం

ఉచితం! ఉచితం!!
తెల్లమచ్చలు
అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:
BHARAT AYURVEDASHRAM,
P.O. Katri Sarai (Gaya)



పూర్తి జీవితానికి అసాధారణమైన బలం
జీవనానికి మరింత కుతూహలాన్ని చేకూర్చి పెడుతుంది. ఒకాసా మీ శరీరంలో బలం, శక్తి తిరిగి సమకూర్చటానికి ఇందు శక్తివంతమైన 6 రసాయనిక పదార్థాలు, 6 ఖనిజములు, 10 అత్యావశ్యకమైన విటమినులు, అశ్వగంధ, యొహింబైన్ వంటి మొక్కల సారములు ఇమిడి వున్నాయి. ఒకాసా తీసుకోండి. జీవితం ఆనంద మయమౌతుంది.
ఇప్పుడు అనువైన కొత్త ప్యాక్‌లో
ఒకాసా
పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది
ఒకాసావారి ఉచిత పుస్తకంకోసం వ్రాయండి.
OKASA CO. PVT. LTD.
P.O.Box No. 396, Bombay-400 001.

బంధువులు — తదనంతర కార్యక్రమానికి సిద్ధం చేస్తున్నారు. శవం ఇంట్లోనే ఉంది.

అవును, శవమే. రాధ ఇప్పుడు ఉత్త పనికి రాని, జుగుప్సాకరమైన శవం! కొన్ని క్షణాల క్రితమే అది రాధ! అందం, చందం, అద్వితీయతా మూర్తీభవించిన మణిదీపం...ఆ ఇంటి జ్యోతి! ఆ అందం, కోమలత్వం, అద్వితీయత ఎక్కడికి పోయాయో! ఇప్పుడు మిగిలింది గుర్తుపట్టలేని కాలిన మాంసపు ముద్ద! ఈ పెదాలేనా తాను కొన్ని మధుర క్షణాలు పంచుకున్నది?! ఆ భావం రాగానే వేణు గుండె రగుల్కొన్నది. ఆ వెంటనే మరో ప్రశ్న. అది ఆత్మ హత్యా లేక హత్యా?!

ఆ ప్రశ్న ఇంకా గుండెను కాల్చి వేస్తూనే ఉంది. కళ్ళు మూసినా తెరిచినా రాధ—కాదు అదే భయంకర శవం—కనిపిస్తూనే ఉంది. "నీవే కారణం! నీవే కారణం!!" అని ఆ శవం పరిహాసంతో దీనంగా మాటి మాటికీ వెక్కిరిస్తోంది.

తాను ఆ రాత్రి ఆమె కోరికను నిస్సంకోచంగా తిరస్కరించి ఉండవలసింది! కాని ఇప్పుడు ఆకులు పట్టుకుంటే ప్రయోజనం?

* * *

అలా రాత్రి అంతా నరకం అనుభవించి, తెల్లవారే సరికి స్థిమితపడుతున్న వేణు ఇక ఉత్కంఠను భరించలేక కవరు చింపాడు.

నిజమే. రాధ చనిపోయే ముందు రాసి, పోస్టు చేసిన ఉత్తరమే అది.

"వేణూ!

జీవితాంతం నన్నిలా పిలుచుకునే అదృష్టం నా కెటూ లేదు. మరు జన్మకైనా ఆ అదృష్టాన్ని ప్రసాదించమని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వెళ్ళిపోతున్నా. నా ఆత్మహత్యకు నా దురదృష్టం తప్ప మరేదీ కారణం కాదు. అనవసరంగా విచారిస్తూ కూర్చోవద్దని మిమ్మల్ని ప్రార్థించడానికే ఈ ఉత్తరం వ్రాస్తున్నా.

నేను అదృష్టవంతురాలినని అందరూ అనేవారు. నేనూ అలానే అనుకునేదానిని, నా వివాహం జరిగే వరకూ. గృహాన్ని స్వర్గం చేసుకుందామని ప్రతి కన్యలానే కలలు కన్నాను. ధనవంతుడూ, రూపవంతుడూ, ప్రత్యేకించి గుణవంతుడూ అయిన భర్త లభించినందుకు అందరూ నన్ను పొగిడారు పెళ్ళి రోజున. అయితే మధురోహలతో ఉక్కిరి బిక్కిరి అవుతూ మొదటి రాత్రి గదిలో అడుగు పెట్టిన తరవాత గాని తెలియలేదు, విధి వక్రించిందని. అప్పటికే ఆయన హాయిగా నిద్రపోతున్నారు!

ఒక అరగంట అగ్నిలో నిలబడినట్టు నిలబడి, చివరకు ధైర్యం తెచ్చుకుని ఆయన్ని లేపబోయాను. నిజానికి ఆయన మెలుకువ గానే ఉన్నారు! నా చేతిని విదిలించి, అటు తిరిగి పడుకున్నారు!

నా జీవితంలో కారు చీకట్లు అలుముకుంటున్నాయి అని అలమటించి పోయా. సావధానంగా ఆయన ఉద్దేశం తెలుసుకోవాలని గుట్టు రట్టు కాకుండా జాగ్రత్త పడ్డాను. ఆ అవకాశంకోసం ఎదురుచూస్తూ కూర్చున్నాను.

అవకాశం రానే వచ్చింది. ఆయనకు ఈ వూరు బదిలీ అయింది. ఈ ఇంట్లోనే దిగాం. ప్రతిబంధకా



లేమీ లేవు. అంతా ఏకాంతమే. కాని ఆయన్ని సుముఖం చేసుకోడానికి చొరవగా నేను చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అయాయి. సహనం చచ్చి, అమీ తుమీ తేల్చుకోడానికి సిద్ధపడగా, ఆయన చెప్పిన విషయం నా వూహా స్వర్గాన్ని పేల్చివేసింది!

విద్యార్థి దశలోనే ఆయనకు సుఖ వ్యాధులు ప్రాప్తించాయట! మందులు వాడినా పూర్తిగా నయం కాలేదట. అందుకే నాకు దూరంగా ఉంటున్నారట. ఇతరులకు అనుమానం కలగకుండా ఉండేందుకు పెళ్ళి చేసుకున్నారట!

నా కింత అన్యాయం జరిగినా, ఆయనంటే నాకు అసహ్యం కలగలేదు. కోపం రాలేదు. అంతా నా దురదృష్టం అని సరిపెట్టుకున్నా. కాని నా వయస్సు వూరుకుంటుందా? మనసు వూరుకోనిస్తుందా?

జంకుతూ, బెరుకుగా ఆయన ఒక నాడు తన మనసులోని మాట చెప్పారు. నేను మగవారితో స్నేహం ఏర్పరచుకున్నా ఆయనకు అభ్యంతరం లేదట. ఆ నాటి నుండి నాకు ఏకాంతం కల్పించడం కోసం ఆయన ఇంటి పట్టున ఉండడం తగ్గించుకున్నారు. నా సుఖం కోసం ఆయన పడే ఆరాటాన్ని గమనించి ఆయన విశాల హృదయానికి జోహార్లు అర్పించాను. కాని నాకు మగ స్నేహితులూ అక్కర్లేదు, పుట్టిగడ్డలూ అక్కర్లేదు. నేను గీత దాటలేనని నాకు తెలుసు. తక్కువ నోము నోచిన దాన్ని. ఈ జన్మ కింతే అనుకున్నా ... ప్రక్క వాటాలో మీరు దిగే వరకూ!

సుమిత్రక్క అద్భుత వ్యక్తి. ఎన్నెన్నో జన్మల నుండో అక్క చెల్లెళ్ళు మాదిరిగా కలిసిపోయాం. అరమరికలు లేకుండా ఆమె మీరు చేసే అనేక చిలిపి పనుల గురించి నాకు చెబుతూ మురిసిపోయేది. (పెళ్ళి అయిన ఆడవాళ్ళు భర్త గురించి చెప్పుకునే విషయాలు మీకు తెలియక పోవచ్చు!) కాని ఆమెకూ తెలియదు — నేను పెళ్ళి అయినా కన్యనని! ఆమె చెప్పే విషయాలు నిద్రిస్తున్న నా హృదయాన్ని తట్టి లేపాయి.

దైవసాక్షిగా చెబుతున్నా. అక్క అదృష్టం పట్ల నాకు అసూయ లేదు. ఆమె దైవాన్ని ఎగరేసుకు పోవాలనుకో లేదు. కాని నేను స్త్రీని. కలలు పండని

---

### అటు ఇటు

**అందమైన పుష్పాన్ని ఒక్క భగవంతుడే సృష్టించగలడు. అవివేకం గల ఏ పసి వాడైనా దాన్ని తుంచి ముక్కలు చేయగలడు.**

—గిబ్రాన్

---

పెళ్ళి అయిన కన్యను. క్రమంగా నా యౌవనం నా మనసుకి పాఠాలు నేర్పడం మొదలు పెట్టింది. కొంచెం కొంచెంగా హృదయంలో నింపుకుంటున్న ధైర్యం—ఎదురు చూచిన అవకాశం అంది వచ్చిందని మీ తలనొప్పి రోజున కట్టలు తెంచుకుంది. ఆ పరదలో మీరు నన్ను కాముకిగా భావించి అసహ్యించు కుంటారేమో నన్న భయం కొట్టుకు పోయింది. మీ రా నాడు నే గిర పడినట్టయితే నేను పారిపోయే దాన్ని. మళ్ళా మీ కంట పడే దాన్ని కాదు. కాని మీరు అమోఘమైన నిగ్రహాన్ని ప్రదర్శించారు. నేను అమృతాంజనం మర్దనా చేశాక మీరు నిద్ర పోయారు. మీ ఎదపై తల పెట్టుకుని నే నెంత విశ్రాంతిని పొందానో నాకే తెలుసు. అంతకు మించి మరే దుష్ట తలంపూ నాకు కలగలేదు. నా కీ అదృష్టం చాలు అనుకున్నా. . . కాని ఆ నాడు... నా శేష జీవితం అంధకారమైపోయేటంత హాయిని అక్క జీవితం నుండి దోచుకున్నా. నిజంగా నేను దొంగనే.

ఆ మరునాడు నే నంటే నాకే భయం కలిగింది. సుఖాన్ని తొలి సారిగా రుచి చూశాను. ఆ సుఖాన్ని అలాగే కొనసాగనిస్తే—దాన్ని ఇంకొకరికి దక్కనివ్వ రాదన్న స్వార్థం నాలో తల ఎత్తవచ్చు. . . అక్కకు నేను ద్రోహం చేయలేను. ఈ నాడు కాకపోయినా ఇంకో రోజైనా నాలో ఈర్ష్య కలగ వచ్చు... అందుకే ఇక దొంగతనం కొనసాగకూడదని పగలంతా తీర్మానించుకుంటూనే ఉన్నా.

కాని చీకటి పడేసరికి యౌవనమే జయించింది. స్కూటర్ వస్తున్న శబ్దం వినిపించింది... మీరు వచ్చేస్తున్నారు అనుకుని నా మనసు ఉప్పొంగి పోయింది. మొగం వికసించింది. కళ్ళు దీప్తివంతం అయాయి. పెదవులు కంపిస్తున్నవి. నాలో కలుగు తున్న మార్పులన్నీ నాకు తెలుస్తూనే ఉన్నాయి.

కాని. . . వచ్చింది మీరు కాదు. . . ఆయన!

ఆయన నా లోని ఉద్వేగానికి కారణం వూహించి ఉంటారు. ఇన్నాళ్ళుగా ఆయనలో నిద్రాణమై ఉండిపోయిన భర్తృత్వం మేల్కొని బుస కొట్టింది కాబోలు.

నేను నా భర్త చేతిలో అపవిత్రం అయాను అందుకే మళ్ళా మీకు మొగం చూపించలేక పోయాను. పందిరి కింద ఆ రాత్రి మీ నిరీక్షణను కిటికీ సందులోంచి గమనిస్తూ మీ దగ్గరకు రాలేక రాకుండా ఉండలేక ఎంత నరకం అనుభవించానో నాకే తెలుసు. చాలు దొంగతనానికి ఆ శిక్ష చాలు.

నా అపవిత్రత తాలూకు చిహ్నాలు మూడో రోజునే బయట పడ్డాయి. మందులు వాడి రోగం నయం చేయించుకో వచ్చు.

కాని. . . ఎందుకు? ఎవరి కోసం?

ఈ ప్రశ్నలకు ఎంత వెదికినా సమాధానం దొరక లేదు. అందుకే వెదికి వెదికి, వేసారి, వెళ్ళిపోతున్నా.

మీకు తలనొప్పి వచ్చినప్పుడల్లా ఈ అభాగ్యురాల్ని ఒకసారి తలుచుకోండి. పందిరి కింద అక్కతో కబుర్లు చెప్పుకుంటున్నప్పుడైనా నన్ను తలుచుకోండి, వేణూ. మరు జన్మలో కలుసుకుందాం. అంతకన్నా నేను కోరే దేముంటుంది? *